# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 19 సంచిక: 20 | ఆదివారం, 21 సెప్టెంబర్ 2025 | పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


## హెచ్-1బీ వీసాదారుల్లారా..
# వెంటనే అమెరికాకు రండి

ఉద్యోగులకు టెక్ కంపెనీల కీలక సూచన




హెచ్-1బీ వీసాపై లక్ష డాలర్ల వార్షిక ఫీజు విధింపు

రేపటి నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధన

వెంటనే అమెరికాకు తిరిగి రావాలని ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ సూచన

భారతీయ ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం

మొత్తం హెచ్-1బీ వీసాదారుల్లో 71 శాతం మంది భారతీయులే

**అమెరికా సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):**

అమెరికాలో హెచ్ 1బీ వీసాలపై పనిచేస్తున్న ఉద్యోగుల్లో, ముఖ్యంగా భారతీయుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రతి హెచ్ 1బీ వీసాపై లక్ష డాలర్ల భారీ వార్షిక ఫీజును విధిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం రేపటి నుంచి అమల్లోకి రానుంది. ఈ గడువు సమీపిస్తుండటంతో అమెరికా వెలుపల ఉన్న తమ ఉద్యోగులు వెంటనే దేశానికి తిరిగి రావాలని మైక్రోసాఫ్ట్, జేపీ మోర్గాన్ వంటి దిగ్గజ టెక్ కంపెనీలు అంతర్గత సూచనలు జారీ చేశాయి.

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, "హెచ్ 1బీ, హెచ్ 4 వీసాదారులు గడువులోగా రేపే అమెరికాకు ..మిగతా 2లో

ప్రజల జేబులు కొట్టడానికే
## రోడ్ సేఫ్టీ సెస్

కొత్త వాహనాలపై రోడ్ సేఫ్టీ సెస్ విధింపుపై కేటీఆర్ ఆగ్రహం

ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఇవ్వకుండా ప్రజలపై భారం మోపడం ఏంటని ఫైర్

వాహనాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు అదనపు వసూలు

గ్యారెంటీలను గాలికొదిలేసి పన్నులు వేస్తున్నారని తీవ్ర విమర్శ

ఇది పేద, మధ్యతరగతిని దగా చేయడమేనన్న మాజీ మంత్రి


2

# కోటి మంది మహిళలను
# కోటీశ్వరులు చేస్తాం..

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఏడాది కాలంలోనే రూ.21,632 కోట్ల వడ్డీ లేని రుణాలిచ్చాం

కేసీఆర్ పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదు

మహిళా సంఘాలకు రుణాలు, బీమా, వ్యాపార అవకాశాలు

ఉచిత బస్సు ప్రయాణం, ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లపై వివరాలు



**హైదరాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):**

మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మహిళలు తమ ఆర్థిక అవసరాల కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి పాల్గొన్నారు. మెప్మా ద్వారా రూ.41.51 కోట్ల వడ్డీ లేని రుణాలను ..మిగతా 2లో

## కాంగ్రెస్‌లో చేరను

రాజకీయాల్లో స్పేస్ ఇవ్వరు.. తోసుకుంటూ పోవడమే

కొత్త పార్టీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతురిని నేనే

కాంగ్రెస్‌లో చేరే ఆలోచన లేదు.. ఎవరూ ఫోన్ చేయలేదు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత


8

## వెంటనే పరిష్కరించాలి

అమెరికా H1B వీసాలపై కొత్త నియమాలు

తెలుగు టెక్కీలపై ప్రభావం

భారత ప్రభుత్వానికి తక్షణ చర్యల ఆహ్వానం


2

కాళేశ్వరం కుంభకోణం: కవిత, కేసీఆర్‌పై
## యాష్కీ సంచలన ఆరోపణలు

మధు యాష్కీ కాళేశ్వరం కేసీఆర్ కుటుంబంపై ఆరోపణలు

"కవిత, జైలు నుంచి వచ్చి బలహీన వర్గాల గురించి మాట్లాడటం విడ్డూరం"

ఎమ్‌పీగా ఉన్నప్పుడు డబ్బులు వసూలు చేసినదని ఆరోపణ

కేంద్రం సీబీఐ విచారణ ఆలస్యం చేస్తోందని యాష్కీ విమర్శ

**హైదరాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఆరోపణలు, ప్రత్యారోపణలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి 'ఏటీఎం'గా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ అది ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు.

"ప్రతిపక్ష పార్టీలు ఉన్న చోట సీబీఐ, ఈడీలు వచ్చేవి. కానీ ఇక్కడ కేసీఆర్‌పై అసెంబ్లీలో విచారణకు ఆదేశించినా ..మిగతా 2లో



## మెట్రో.. దారి ఎటో!

ఎలాంటి కదలిక లేని ప్రాజెక్ట్

వివిధ అంశాలపై కుదరని సయోధ్య

మొదటి దశ నుంచి వైఫల్యాలగితే నిర్వహణ ఎలా?


2

తాటాకు చెప్పుళ్లకు భయపడము..
## పార్టీ కోసం ప్రజలకోసం పనిచేస్తాం

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గాదరి కిషోర్ విచారణ ముగింపు

సీఎం రమేష్‌పై వ్యాఖ్యల కేసులో మాజీ ఎమ్మెల్యే హాజరు

"నాపై కుట్రపూరితంగా కేసు పెట్టారు" – గాదరి కిషోర్

"తాటాకు చెప్పుళ్లకు భయపడము" – మాజీ ఎమ్మెల్యే స్పష్టం


2

ఇన్ఫోసిస్, టీసీఎస్ ఉద్యోగుల
## భవిష్యత్తు ఎక్కడ..?

మంత్రి శ్రీధర్ బాబు ట్రంప్ H1B ఫీజు పెంపును ఖండించారు

85,000 H1B వీసాలు మరియు భారతీయ టెక్ కంపెనీలపై ప్రభావం

విద్యార్థులు, ఉద్యోగార్థులు, నిపుణులపై పెనుభారం

కేంద్రం మౌనానికి మంత్రి ప్రశ్న, దౌత్య వ్యతిరేక ఫలితాలు




**హైదరాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న H1B వీసాలపై కొత్త నిర్ణయాలను రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. ఈ నిర్ణయం భారతీయ సాఫ్ట్వేర్ కంపెనీలకు, చిన్న, మధ్యస్థాయిలోని టెక్ ఫిర్మ్‌లకు పెద్ద ఇబ్బందిని కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ H1B వీసాల ఫీజులను 5 వేల డాలర్ల నుంచి లక్ష డాలర్ల వరకు పెంచారని, ఈ నిర్ణయం కింద అమెరికాలోని సుమారు 85,000 H1B వీసాలు ప్రభావితమవుతాయన్నారు. చిన్న సాఫ్ట్వేర్ కంపెనీలు, అమెరికాలో సేవలందిస్తున్న భారత్ కంపెనీలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని శ్రీధర్ బాబు హెచ్చరించారు.

హిందూస్థాన్ దేశంలోని భారతీయ టెక్ కంపెనీలు, ముఖ్యంగా ..మిగతా 2లో

## తాటాకు చెప్పుళ్లకు భయపడము.. పార్టీ కోసం ప్రజలకోసం పనిచేస్తాం

- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గాదరి కిషోర్ విచారణ ముగింపు
- సీఎం రమేష్‌పై వ్యాఖ్యల కేసులో మాజీ ఎమ్మెల్యే హాజరు
- "నాపై కుట్రపూరితంగా కేసు పెట్టారు" – గాదరి కిషోర్
- "తాటాకు చెప్పళ్లకు భయపడము" – మాజీ ఎమ్మెల్యే స్పష్టం



హైదరాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌పై విచారణ జరిగింది. సీఎం రమేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కేసులో ఆయన శనివారం విచారణకు హాజరయ్యారు. సుమారు 30 నిమిషాల పాటు పోలీసులు ఆయనను ప్రశ్నించారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన గాదరి కిషోర్ మాట్లాడుతూ.. "మా నాయకుడు కేటీఆర్‌పై సీఎం రమేష్ దూషణలు చేశారు. దానికి సమాధానంగా నేను మాట్లాడాను. కానీ నాపై కుట్రపూరితంగా కేసు నమోదు చేశారు. నేను అనని వాఖ్యలను వీడియోల రూపంలో చిత్రీకరించి నాపై ఆరోపణలు మోపారు" అని అన్నారు.

"ఆయన టీడీపీ ఎంపీనా? బీజేపీ ఎంపీనా? అర్థం కాని స్థితిలో ఉన్నారు. రాజకీయాలకన్నా వ్యాపారాల మీదే ఆయన దృష్టి ఉంది. కేటీఆర్‌పై వ్యక్తిగత దూషణలు చేశారు. మేము మాత్రం పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తాం. తాటాకు చెప్పుళ్లతో మమ్మల్ని భయపెట్టలేరు" అని స్పష్టం చేశారు. తాను చట్టాలను గౌరవిస్తానని, అందుకే ఈరోజు విచారణకు హాజరయ్యానని గాదరి కిషోర్ తెలిపారు. "పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను" అని ఆయన వెల్లడించారు.

## ఇన్ఫోసిస్, టీసీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ఎక్కడ.?

మొదటిపేజీ తరువాయి



ఇన్ఫోసిస్‌లో లక్షన్నర మంది, టీసీఎస్‌లో సుమారు లక్ష ఇరువై వేల మంది ఉద్యోగులు H1B వీసాలతో పనిచేస్తున్నారని మంత్రి వివరించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఈ నిర్ణయం విద్యార్థులు, ఉద్యోగార్థులు, నిపుణులు ఎదుర్కొనే అవకాశాలను కూడా తగ్గిస్తుంది, అమెరికా స్వంతంగా మేధావుల, టాలెంట్ వృద్ధికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నట్టు అనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. "భారత టెక్ కంపెనీలపై వచ్చే భారం, దౌత్యపరమైన సమస్యలకు కేంద్రం ఎందుకు స్పందించడం లేదు?" అని ప్రశ్నించారు. ఈ అనాలోచిత నిర్ణయం భారతీయ టాలెంట్, మేధావుల కలలను చాటుతూ, అమెరికాలో భారతీయ కంపెనీల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.




## హెచ్-1బీ వీసాదారుల్లారా.. వెంటనే అమెరికాకు రండి

మొదటిపేజీ తరువాయి

తిరిగి రావాలని మేం గట్టిగా సిఫార్సు చేస్తున్నాం" అని మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు స్పష్టం చేసినట్లు తెలిసింది. అలాగే, ఇప్పటికే అమెరికాలో ఉన్న ఉద్యోగులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకూ అంతర్జాతీయ ప్రయాణాలు మానుకోవాలని సూచించాయి. అయితే, ఈ విషయంపై మైక్రోసాఫ్ట్ గానీ, జేపీ మోర్గాన్ గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.

ఈ కొత్త ఫీజు విధానం 12 నెలల పాటు అమలులో ఉంటుందని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా అమెరికా ఖజానాకు 100 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయం సమకూరుతుందని, దీనిని జాతీయ అప్పును తగ్గించడానికి, పన్ను కోతలకు ఉపయోగిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే, ఈ కొత్త నిబంధన ప్రతిభావంతుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తుందని, ఆవిష్కరణలను దెబ్బతీస్తుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నిర్ణయం భారతీయ ఐటీ నిపుణులపై, కంపెనీలపై పెను ప్రభావం చూపనుంది. అమెరికాలో హెచ్ 1బీ వీసాలు పొందిన వారిలో సుమారు 71 శాతం మంది భారతీయులే. ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థల్లో పనిచేస్తున్న వారే వీరిలో అధికం. ట్రంప్ ప్రకటన వెలువడిన వెంటనే ఈ కంపెనీల షేర్లు 2 నుంచి 5 శాతం వరకు పడిపోయాయి. సాధారణంగా మూడేళ్ల కాలపరిమితితో జారీ చేసే ఈ వీసాలకు ఏటా లక్ష డాలర్లు చెల్లించడం కంపెనీలకు భారంగా మారనుంది. ఇప్పటికే గ్రీన్ కార్డుల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భారతీయ నిపుణులను ఉద్యోగాల్లో కొనసాగించడం కంపెనీలకు సవాలుగా మారనుంది.

## వెంటనే పరిష్కరించాలి

- అమెరికా H1B వీసాలపై కొత్త నియమాలు
- తెలుగు టెక్కీలపై ప్రభావం
- భారత ప్రభుత్వానికి తక్షణ చర్యల ఆహ్వానం

హైదరాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):

అమెరికాలో విదేశీ ఉద్యోగులకు ఇచ్చే H1B వీసాలపై ట్రంప్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై విదేశీ ఉద్యోగులను నియమించుకునే యూఎస్ కంపెనీలు ప్రభుత్వానికి 1,00,000 డాలర్ల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. భారత కరెన్సీలో ఇది సుమారు రూ. 88 లక్షలు అవుతుంది. ఈ చర్య భారతీయ ఐటీ ఉద్యోగులను, ముఖ్యంగా టెక్కీలను గణనీయంగా ప్రభావితం చేయనుంది. ప్రస్తుతం H1B వీసా హోల్డర్లలో దాదాపు 70 శాతం మంది భారతీయులే ఉన్నారు.

ఈ నిర్ణయంతో అనేక యూఎస్ కంపెనీలు స్థానిక అమెరికన్లను నియమించుకోవడానికి ప్రాధాన్యం ఇస్తాయని ట్రంప్ పరిపాలన పేర్కొంది. తక్కువ ఖర్చుతో పనిచేస్తున్న విదేశీ ఉద్యోగులు స్వదేశాలకు వెళ్లిపోతారని యూఎస్ వాణిజ్య కార్యదర్శి వ్యాఖ్యానించారు. అలాగే, H1B వీసా వ్యవస్థను ఐటీ అవుట్ సోర్సింగ్ సంస్థలు దుర్వినియోగం చేస్తున్నాయని, ఇది అమెరికా జాతీయ భద్రతకు కూడా ముప్పు అని ట్రంప్ ఆరోపించారు.

ఈ పరిణామంపై తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఎక్స్ (X) వేదికగా స్పందిస్తూ "అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఆ ఆర్డర్లు అందరినీ ఆశ్చర్యపరిచాయి. భారత అమెరికా సంబంధాల్లో ఇది సరైనది కాదు. మన సాంకేతిక నిపుణులు, నైపుణ్య ఉద్యోగుల హితాలను కాపాడుతూ, ఈ సమస్యను త్వరగా పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తెలుగు టెక్కీలకు ఇది పెద్ద కష్టంగా ఉంటుంది. గౌరవనీయ ప్రధాన మంత్రి గారికి మరియు విదేశాంగ మంత్రి శ్రీ @DrSJaishankar గారికి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నాను." అని రాసుకొచ్చారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తాం..

మొదటిపేజీ తరువాయి

చెక్కు రూపంలో సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, మహిళా శక్తికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

**పదేళ్లు అన్యాయం**

గత పదేళ్లుగా మహిళా సంఘాలను పట్టించుకున్న నాథుడు లేడని భట్టి విక్రమార్క విమర్శించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని అత్యంత శక్తివంతులుగా ఎదిగేందుకు తగిన సహాయ సహకారాలు అందించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్ నగరానికి సంబంధించి 63 లక్షల మంది సభ్యులుంటే జీహెచ్ఎంసీ పరిధిలో 30 సర్కిళ్లలో 50,764 సంఘాల్లో 5,09,957 మంది సభ్యులున్నారని తెలిపారు. ఈ సంఖ్యను రాబోయే రోజుల్లో గణనీయంగా పెంచుతామన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 8,130 మంది మహిళలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారని వివరించారు. హైదరాబాద్ పట్టణంలో పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన అనేక కుటుంబాలు భర్తతో పాటు భార్య ఏదో ఒక చిరు వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. చిరు వ్యాపారాలు చేసే కుటుంబాలు వ్యాపార పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గర పది రూపాయల వడ్డీకి పెట్టుబడులు తెచ్చుకుంటున్నారని, వారు చేసే వ్యాపారం వడ్డీలు చెల్లించేందుకు సరిపోతుందన్నారు. ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని సర్కారు లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా ముందుకెళుతున్నట్లు భట్టి వివరించారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయిస్తే ప్రతిపక్షాలు, కొందరు వ్యక్తులు ఇది సాధ్యమేనా అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు. వారందరి అంచనాలు తలకిందులు చేస్తూ తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే రూ.21,632 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించి, అరుదైన రికార్డు సృష్టించామని వివరించారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు పెట్టుబడుల కోసం ఏ వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్లాల్సిన పని లేదని, మీ శ్రమ వృధా కాదని, డ్వాక్రా సంఘాల్లో ఎంతమంది సభ్యులుగా చేరాలనుకుంటే వారందరినీ చేర్చుకుని, ఆర్థిక చేయూతను అందిస్తామని భట్టి స్పష్టం చేశారు.

**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తాం..**

హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సర్కారు మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గడిచిన నాలుగేళ్లలో రాజధాని హైదరాబాద్‌లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలివ్వలేదని గుర్తు చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని వివరించారు. మహిళలు ప్రతి ఒక్కరూ సంఘాలలో సభ్యులుగా ఉండి వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకుని మహారాణులుగా ఉండాలని సూచించారు. మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వడ్డీ లేని రుణాలు అందించడంతో మహిళలు మరింత ఆర్థికంగా బలపడుతున్నారన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాలు పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆర్టీసీ బస్సులు, గ్యాస్ ఏజెన్సీలు, ఇందిరమ్మ క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల జేబులు కొట్టడానికే రోడ్ సేఫ్టీ సెస్

- కొత్త వాహనాలపై రోడ్ సేఫ్టీ సెస్ విధింపుపై కేటీఆర్ ఆగ్రహం
- ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఇవ్వకుండా ప్రజలపై భారం మోపడం ఏంటని ఫైర్
- వాహనాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు అదనపు వసూలు
- గ్యారెంటీలను గాలికొదిలేసి పన్నులు వేస్తున్నారని తీవ్ర విమర్శ
- ఇది పేద, మధ్యతరగతిని దగా చేయడమేనన్న మాజీ మంత్రి




హైదరాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):

తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేవారిపై 'రోడ్ సేఫ్టీ సెస్' పేరుతో ప్రభుత్వం అదనపు భారం మోపడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు. రహదారి ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సింది పోయి, ఆ భారాన్ని ప్రజలపైకి నెట్టడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి రహదారుల భద్రతా ప్రమాణాలను పెంచాల్సిన బాధ్యతను విస్మరించి, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయాలని చూడటం దారుణమని కేటీఆర్ అన్నారు. కొత్తగా కొనే ప్రతి వాహనంపై రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు సెస్ వసూలు చేయాలన్న నిర్ణయం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

'హైడ్రా' వంటి తప్పుడు విధానాలతో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటును పూడ్చుకోవడానికే ఇలాంటి పన్నులు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇచ్చిన గ్యారెంటీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల నుంచి రూ. 270 కోట్లు ముక్కుపిండి వసూలు చేసేందుకు కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని, అప్పు చేసి వాహనాలు కొనే సామాన్యుల జేబులు కొట్టే ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు కాంగ్రెస్ సర్కారును క్షమించరని ఆయన హెచ్చరించారు.

## కాళేశ్వరం కుంభకోణం: కవిత, కేసీఆర్‌పై యాష్కీ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి




కేంద్రం ఎందుకు ముందుకు రావడం లేదు?" అని మధు యాష్కీ ప్రశ్నించారు. దీంతో బీజేపీబీఆర్ఎస్ మైత్రి బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల తర్వాత కవితకు కాళేశ్వరం గుర్తుకు వచ్చిందని, జైలుకు పోయి వచ్చిన ఆమె నీతులు చెప్పడం, అవినీతిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

"పదేళ్లు బడుగులను దోచిన కవిత... ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం ఏంటి?" అని యాష్కీ ప్రశ్నించారు. కవిత వ్యవహారం చూస్తుంటే కేసీఆర్ రచించిన నాటకం నుండి బయటకు వస్తున్నట్టు ఉందని, కేసీఆర్ రచించిన 'కవిత'లో కవిత ఓ భాగమని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్‌గానే ఉంటారని, తప్పితే వెనకాల ఉండి చేయడం ఆయనకు అలవాటు లేదని చెప్పారు. కవిత వెనకాల సీఎం ఉన్నాడనేది చవకబారు ప్రచారమేనని ధ్వజమెత్తారు.

స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్‌కు అనుకూలంగానే ఉంటాయని యాష్కీ ధీమా వ్యక్తం చేశారు. "స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతే ఏం చెప్పాలి అనే దానికోసం కేసీఆర్ కుటుంబం డ్రామా చేస్తుందా?" అని ప్రశ్నించారు. కవితపై నేరుగా ఆరోపణలు చేస్తూ, హిమాయత్‌నగర్‌లో ఉన్న విమలక్క ఆఫీస్‌ను ఖాళీ చేయించిందని, ఎక్కడా రెంట్ ఇవ్వకుండా చేసిందని ఆరోపించారు. కవితకు పోటీగా బతుకమ్మ పెట్టిందని కక్ష సాధించిందని, అలాంటి కవిత ఇప్పుడు బలహీన వర్గాల గురించి మాట్లాడుతుందని విమర్శించారు.

ఎంపీగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో డబ్బులు దండుకున్నదని, 10 మందికి శిక్షణ ఇచ్చి 100 మంది డబ్బులు దోచుకుందని యాష్కీ ఆరోపించారు. రైతుల కుటుంబాలను ఆదుకుంటాం అని డబ్బులు వసూలు చేసి వెనకేసుకుందని, హీరో నాగార్జున లాంటి వాళ్ల నుండి కూడా డబ్బులు వసూలు చేసి రైతులకు ఇస్తా అన్నదని చెప్పారు.

భవిష్యత్ రాజకీయాలపై మాట్లాడుతూ... ఎన్డీఏ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని యాష్కీ అంచనా వేశారు. కాంగ్రెస్‌ను అడ్డుకోవడం కోసం కేసీఆర్‌ను రక్షించే కుట్రను బీజేపీ చేస్తుందని, అందుకే సీబీఐ విచారణను ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. "విచారణ చేసి కూడా కేసీఆర్ నిర్దోషి అని చెప్పే ప్రయత్నం కూడా జరగొచ్చు" అని ఆయన హెచ్చరించారు. కేటీఆర్‌పై కూడా విమర్శలు గుప్పించిన యాష్కీ.. "కేటీఆర్... సీఎం రమేష్‌ను కలవలేదు అని చెప్పలేదు. చర్చ చేయలేదు అని కూడా చెప్పడం లేదు" అని అన్నారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. బీఆర్ఎస్ నుండి ఇంకా స్పందన రావాల్సి ఉంది.

## మెట్రో.. దారి ఎటో!

- ఎలాంటి కదలిక లేని ప్రాజెక్ట్
- వివిధ అంశాలపై కుదరని సయోధ్య
- మొదటి దశ నుంచి వైదొలగితే నిర్వహణ ఎలా?

హైదరాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):

మెట్రో ప్రాజెక్టు భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ఒకవైపు మొదటి దశకు సంబంధించి నష్టాలను భరించలేక నిర్వహణ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు ఎల్అండ్‌టీ ప్రకటించింది. మరోవైపు రెండో దశ విషయంలో కేంద్రం నుంచి ఇప్పటివరకూ అనుమతి లభించలేదు. పైగా ఇప్పట్లో ఆ అవకాశం కూడా లేదు. మొదటి దశ రైలు మార్గాలపై సమన్వయం కుదిరే వరకు ఈ ప్రతిష్టంభన ఇలాగే కొనసాగే అవకాశం ఉంది. దీంతో వచ్చే ఎన్నికల నాటికి కూడా పట్టుమని పది కిలోమీటర్ల లైన్‌లు నిర్మాణమయ్యే దాఖలాలు కనిపించడం లేదు.

ఒకవైపు మెట్రోను వదులుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ ప్రకటించిన వెంటనే హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆ బాధ్యతల నుంచి తప్పించి హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను అప్పగించడం చర్చనీయాంశంగా మారింది. మెట్రో రైల్ నిర్మాణదశ నుంచి ఇటీవల వరకు సుమారు 18 సంవత్సరాల పాటు ఈ రంగంలో అపారమైన అనుభవాన్ని ఆర్జించిన ఎన్వీఎస్ హైదరాబాద్ మెట్రోమ్యాన్‌గా గుర్తింపును పొందారు. ఆ స్థాయిలో అనుభవాన్ని సంపాదించడానికి ప్రస్తుత ఎండీకి కొంత సమయం పట్టవచ్చు. పైగా ఆయనకు ఈ బాధ్యత అనేక సవాళ్లతో కూడుకొని ఉంది. సకాలంలో ఈ సవాళ్లను అధిగమించి రెండో దశ ప్రాజెక్టును పట్టాలెక్కించడం అంత సులువు కాకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**రెండు దశలు 'లింక్' అయ్యేనా..**

రెండో దశపై కేంద్రం లేవనెత్తిన ప్రశ్నలతోనే తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. మొదటి దశలోని 69 కి.మీ. అలైన్‌మెంట్‌కు కొనసాగింపుగానే ప్రభుత్వం వివిధ దశల్లో రెండోదశ విస్తరణకు ప్రణాళికలను రూపొందించింది. ఈ క్రమంలో ప్రైవేట్ సంస్థ అయిన ఎల్అండ్‌టీ నిర్వహణలో ఉన్న మొదటిదశకు, ప్రభుత్వమే చేపట్టి నిర్వహించనున్న రెండో దశకు సమన్వయం ఎలా ఉంటుందని కేంద్రం ప్రశ్నించింది. ఆదాయ, వ్యయాలు, రైళ్ల నిర్వహణ, విద్యుత్ వినియోగం, టికెట్ చార్జీల పంపకాలు వంటి అంశాలను ప్రస్తావించింది. ఈ క్రమంలో సమన్వయం సన్నద్ధతను తెలియజేయాల్సిన ఎల్అండ్‌టీ అందుకు భిన్నంగా ప్రాజెక్టు నుంచి తప్పుకొనేందుకే సిద్ధంగా ఉన్నట్లు సంచలన ప్రకటన చేసింది.

తీవ్ర నష్టాల్లో ఉన్నట్లు మొదటి నుంచి ఆ సంస్థ ప్రతినిధులు చెబుతూనే ఉన్నారు. అదే నష్టాలను ప్రధాన సాకుగా చూపుతూ ప్రాజెక్టును వదిలించుకోనున్నట్లు పేర్కొంది. దీంతో మొత్తం రెండు దశల మెట్రో భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. మొదటి దశ నిర్వహణ కోసం ప్రభుత్వం ఎల్అండ్‌టీతో బేరసారాలు, బుజ్జగింపుల పర్వాన్ని కొనసాగించనుందా? లేక ప్రత్యేకంగా స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ)ని ఏర్పాటు చేసి రెండో దశల నిర్వహణకు అప్పగించనుందా? అనేది ప్రశార్థకంగా మారింది. ఒకవేళ అలాంటి ఎస్పీవీకి సానుకూలమైతే తిరిగి ఏదో ఒక ప్రైవేట్ సంస్థను ఎంపిక చేయాల్సిందే. కానీ.. మెట్రో నిర్మాణంలో, నిర్వహణలో అపారమైన అనుభవం ఉన్న ఎల్అండ్‌టీ స్థాయి సంస్థలు లేవనేది నిర్వివాదమైన అంశం. ఈ క్రమంలో ఎస్పీవీ ఏర్పాటు కూడా ఏ మాత్రం తేలికైన వ్యవహారం కాదు.



**చెల్లింపులు ఎలా..?**

నిధుల కొరత మరో సవాల్‌గా నిలిచింది. రెండో దశ కోసం అంతర్జాతీయ సంస్థల నుంచి పెద్ద ఎత్తున రుణాలను సేకరించాలనేది ప్రభుత్వ యోచన. కేంద్రం ఈ ప్రాజెక్టును ఆమోదించి తన వాటా నిధులు ఇచ్చినా, ఇవ్వకపోయినా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలంటే జైకా వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాలను సేకరించాల్సిందే. రెండో దశలో 'ఎ' విభాగం కింద ప్రతిపాదించిన 76.4 కి.మీ.,లకు సుమారు రూ.24,269 కోట్లు వ్యయం కానున్నట్లు అంచనా. 'బి' విభాగం కింద ప్రతిపాదించిన మూడు మార్గాల్లో అంటే సుమారు 85 కి.మీ. మరో 19వేల కోట్లకు పైగా ఖర్చుకానుంది. ఇదే సమయంలో మొదటి దశ మెట్రో నిర్వహణ నుంచి ఎల్అండ్‌టీ వైదొలిగితే ఆ సంస్థకు దాదాపు రూ.6500 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

ఇటు మొదటి దశ చెల్లింపులకు, అటు రెండో దశ నిర్మాణానికి నిధుల సేకరణ మరో సవాల్‌గా మారనుంది. ప్రస్తుతం పాతబస్తీలో రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5.కి.మీ.మార్గంలో మెట్రో నిర్మాణ పనులను చేపట్టి ఎన్నికలకు వెళ్లాలని భావించిన అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత పరిణామాలతో మింగుడుపడని పరిస్థితి నెలకొంది. అంతా అనుకున్నట్లు జరిగితే నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు అక్కడి నుంచి ఫ్యూచర్‌సిటీ వరకు రెండోదశలో మొదట మెట్రో నిర్మాణం చేపట్టి మార్కులు కొట్టేయాలని భావించిన ప్రభుత్వ పెద్దలు ఈ సవాళ్లన్నింటినీ అధిగమించడం ఏ మాత్రం ఆషామాషీ వ్యవహారం కాదని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే మెట్రో భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది.




# రాజమార్గమే రాజమార్గం

## సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు

### జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి

**పెద్దపల్లి,సెప్టెంబర్20(ప్రజా స్వరం):**
ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు విధిగా సెలవులు ప్రకటించాలని,ఏదైనా పాఠశాలలు నడిపిస్తున్నట్లు దృష్టికి వచ్చినట్లయితే లేదా ఉపాధ్యాయులు పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసిన అట్టి పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమన్వయంతో పనిచేసి సంపద సంరక్షించాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్20(ప్రజా స్వరం):**
జిల్లాలోని రెవెన్యూ,పోలీసు,అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అటవీ సంపదను సంరక్షించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు,డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ నరికివేత జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడానికి వీలు లేదని,అటవి నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఎక్కడ కొత్త అటవీ ఆక్రమణలు అనుమతించవద్దని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శివయ్య ఆటవి యొక్క స్థితిగతులపై ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్,ఏసీపి లు కృష్ణ,రమేష్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాపీ ధర్మారావు చేసిన సేవలు అమూల్యమైనవి




**మంథని/పెద్దపల్లి,సెప్టెంబర్20(ప్రజా స్వరం):**
తెలుగులో వాడుక భాషను వివిధ మాధ్యమాలలో విజయవంతంగా ప్రవేశపెట్టి,తెలుగు భాషాభివృద్ధికి తాపీ ధర్మారావు చేసిన సేవలు అమూల్యమైనవని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ పేర్కొన్నారు.శనివారం మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో తెలుగు మాధ్యమాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన తెలుగు భాషా ప్రియుడు,సంపాదకుడు తాపీ ధర్మారావు జయంతి ని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్,పెండ్యాల రామ్ కుమార్,సామాజికవేత్త రామడుగు మారుతి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి అంకరి కుమార్ మాట్లాడుతూ తెలుగు మాధ్యమాలలో వాడుక భాషను ప్రోత్సహించిన తాపీ ధర్మారావుకు నివాళులర్పిస్తున్నామన్నారు.ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా,షోషల్ మీడియా,పత్రికలు,రేడియో,టెలివిజన్,ఫెస్ బుక్ మొదలైనవి ప్రచార మాధ్యమాలుగా ఉన్నాయన్నారు.దేశంలో మరే భాషలో లేనన్ని వార్తాఛానళ్లు,పత్రికలు తెలుగులో ఉన్నాయని పేర్కొన్నారు.తెలుగు భాషా పండితుడు,సంపాదకుడు తాపీ ధర్మారావు ప్రజల భాషను గౌరవించి తొలిసారిగా 1936లో 'జనవాణి' పత్రికలో వాడుక భాషను ప్రవేశపెట్టాడని ఆ తరువాత అనేకమంది సంపాదకులు ఈ విధానాన్ని కొనసాగిస్తూ వచ్చారన్నారు.తాతాజీ అని పిలిపించుకున్న తాపీ ధర్మారావు హేతువాద భావాలుగల కవి,రచయిత,సంపాదకుడు.దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు,పెళ్లి,దాని పుట్టుపూర్వోత్తరాలు వంటి పుస్తకాలతో హేతువాది అని అనిపించారు.కొత్తపాళి, పాతపాళి,విజయవిలాసము వంటి సాహిత్య గ్రంథాలు,స్క్రీన్ప్లే,సంభాషణలు రాశారన్నారు.అలాంటి వ్యక్తిని స్మరించుకొని ఆయన జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు.

# ఎన్‌పీఆర్ గార్డెన్‌లో రక్తదాన శిబిరం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ ఈటల రాజేందర్

**శామీర్‌పేట,సెప్టెంబర్ 20(ప్రజాస్వరం) :**
భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా శామీర్ పేట మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో యువ మోర్ఛ నాయకులు శరత్ కుమార్, పార్టీ అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్ నాయకత్వంలో శనివారం అలియాబాద్ గ్రామంలో ఎన్ పి ఆర్ ఫంక్షనల్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం మహాదానం అని, ఆపదలో ఉన్నవారికి ఈ దానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదాన శిబిరంలో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. రక్త దానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పటోళ్ల విక్రం రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ మాజీ జిల్లా అధ్యక్షుడు అమరం మోహన్ రెడ్డి, తిరుమల రెడ్డి, జిల్లా నాయకురాలు హైమావతి రెడ్డి, మాజీ సర్పంచ్ బిర్యాకి వెంకటేష్, మామిళ్ల అశోక్, మాజీ ఎంపీటీసీ ఆల ఇందిరా రాజిరెడ్డి, మల్యాల మహేష్, కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు కైరా యాదగిరి, నీరుడి అశోక్, గౌరారం రమేష్, జనరల్ సెక్రెటరీ రాయి శ్రీకాంత్ రెడ్డి, హరిశంకర్, కార్యదర్శి పాక ప్రసాద్ రెడ్డి, కీసరి నర్సింగరావు, చిట్కుల సత్యం, అనిల్ కుమార్ రెడ్డి, యాష్కి సాయి, నాగరాజు, తాడెం కుమార్, మధుసూదన్ రెడ్డి, సామల నరసింహ, పల్లె కుమార్ గౌడ్, సిహెచ్ వెంకటేష్, సూర్యం, బూత్ అధ్యక్షుడు సత్యనారాయణ, సంతోష్ కుమార్, తేజకాంత్, నల్ల బాబు, రాజేష్ కుమార్, ప్రభాకర్, ఇంద్ర శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, కిరణ్ రెడ్డి, జాప సాయి పాల్గొన్నారు.







# ఫిట్‌నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పరేడ్ అవసరం

### ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

### ప్రజా భద్రత కోసం కట్టుబడి ఉన్నాం

### అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్, సెప్టెంబర్ 20 (ప్రజా స్వరం) :**
జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ప్రతి శనివారం జిల్లా పోలీస్ సిబ్బందికి పరేడ్ నిర్వహించడం జరుగుతుందని అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. శనివారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన పరేడ్‌కు ఆయన హాజరై, పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం డ్రస్ కోడ్, విధుల పట్ల చూపుతున్న చురుకుదనాన్ని సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరేడ్ లో సిబ్బంది యొక్క ఫిట్‌నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద, వినయంతో వ్యవహరించి ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని సూచించారు. నేర నివారణ, శాంతి భద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరేడ్ అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను కూడా ఆయన పరిశీలించారు. జిల్లా పోలీస్ విభాగం ఎల్లప్పుడూ ప్రజా భద్రత కోసం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.





## మ్యారేజ్ బ్యూరో రాష్ట్ర అధ్యక్షుడిగా ధర్మేంద్ర



**మంథని/పెద్దపల్లి,సెప్టెంబర్ 20(ప్రజా స్వరం):**

ఆల్ మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా దాసరి ధర్మేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామం శ్రీ లక్ష్మీదేవి భానుమతి అమ్మవారి దేవాలయంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన దాసరి ధర్మేందర్ గత 25 సంవత్సరాలుగా మ్యారేజ్ బ్యూరోగా పనిచేస్తూ ఇప్పటికే ఐదవసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తన ఎన్నిక కోసం సహకరించిన మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ నిర్వాహకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ధర్మేందర్ నియామకం పట్ల మంథని పట్టణంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## కాకతీయ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**మంథని/పెద్దపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజా స్వరం):**

మంథని పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా బతకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.శనివారం తెలంగాణ ప్రభుత్వము దసరా పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో ఈ సంబరాలు ముందస్తుగా నిర్వహించారు. టీచర్లు విద్యార్థులు కలిసి వివిధ రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేశారు.విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు.తెలంగాణ సంస్కృతిని, ప్రకృతిని గౌరవించడం ప్రకృతిని కాపాడడం మన అందరి బాధ్యత అని అన్నారు.ప్రకృతిలోని పువ్వులనే బతుకమ్మగా తయారుచేసి పూలనే పూజించే పండగ బతుకమ్మ పండుగ అని అన్నారు.అనంతరము విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంబరాలలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి,స్రవంతి,పావని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెట్లను పూజించే సంస్కృతి మన తెలంగాణాలోనే ఉంది

### జమ్మి చెట్టును పూజించి దసరా జరుపుకుంటాం
### జోగినపల్లి సంతోష్ ఆలోచన చాలా గొప్పది
### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని/పెద్దపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజా స్వరం):**

భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో చెట్లను పూజించే సంస్కృతి ఎక్కువగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో బాగంగా మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ,హనుమాన్ ఆలయాల ఆవరణలో జమ్మి చెట్లను నాటారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆలోచన చాలా గొప్పదని,భావితరాల భవిష్యత్తుకు చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని ఆలోచనతో గ్రీన్ ఇండియా చాలెంజ్ తీసుకోవడంతో పాటు చెట్లకు ప్రజలకు అనుసంధానం చేసేలా కార్యక్రమాలు చేపడుతున్నాడని అన్నారు.ఇందులో బాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా మొదట జమ్మి చెట్టును పూజించి దసరా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని,ఈ క్రమంలో ప్రతి ఆలయంలో జమ్మి చెట్టు ఉండాలని జోగినపల్లి సంతోష్‌కుమార్ ఆలోచనతో ఇక్కడ చెట్లు నాటామని తెలిపారు.అలాగే ప్రతి పూల చెట్టను ఆడవాళ్లు పూజిస్తారని బతుకమ్మ పండుగే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు చెట్లను ప్రేమించాలని,రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గతంలో ఆలయ ఆవరణలో నాటిన జమ్మిచెట్టు వద్ద సెల్ఫీ దిగారు.



## ఊషన్నపల్లి పాఠశాలలో నవోదయ పుస్తకాల పంపిణీ

### సేవా భావాన్ని చాటుకున్న డాక్టర్ సదయ్య గౌడ్

**పెద్దపల్లి,సెప్టెంబర్20(ప్రజా స్వరం):**




పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు నవోదయ ప్రవేశ పరీక్ష పుస్తకాలు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ ను సంప్రదించారు.వెంటనే స్పందించిన ఆయన శనివారం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వచ్చి విద్యార్థులకు నవోదయ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు విద్య చాలా అవసరమని,ఆర్థిక కారణాల వల్ల నిరుపేద కుటుంబాలకు చదువు భారం కాకూడదని,భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించినట్లయితే నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ఆయన అన్నారు. నిరుపేద విద్యార్థుల చదువు,ఇతర విద్యా సంబంధిత అవసరాల కోసం ఏగోలపు కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.అందులో భాగంగానే ఈరోజు మట్టిలో మాణిక్యాలాంటి విద్యార్థులకు నవోదయ బుక్స్ అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి నవోదయ పుస్తకాలు అందజేసిన ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ కు ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి,ఎడ్ల స్రవంతి,కూస రాజు,గుడ్ల నరేష్,మేడిద సంజీవ రెడ్డి,మంద తిరుపతి,పెండ్లి సాయికిరణ్,కూస చిన్న రాజు,ఎర్ర రాజిరెడ్డి విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ, విజయదశమి సంబరాలు

**శామీర్‌పేట, సెప్టెంబర్ 20 (ప్రజాస్వరం) :**

తుర్కపల్లిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో శనివారం బతుకమ్మ, విజయదశమి (దసరా) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని సంప్రదాయ మహోత్సవ వాతావరణంతో నింపారు. విద్యార్థినులు పూలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు దుర్గామాత కథనాన్ని ప్రస్తావిస్తూ మహిషాసురుడి వధ విజయం గురించి వివరించగా, పురాణాల ప్రకారం మహిషాసురుడు బ్రహ్మదికి చేసిన తపస్సుతో అపురూప వరాన్ని పొంది అహంకారంతో లోకాలపై అదుపు తీసుకుంటున్నప్పుడు, దేవతల శక్తులను కలిపి సృష్టించబడిన దుర్గాదేవి అపూర్వ శక్తితో ఆయుధాలతో సమరంలో తలదన్నించి మహిషాసురుడిని సంహరించి ధర్మానికి, న్యాయానికి, శాంతికి మళ్లీ స్థానమిచ్చాడని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పరప్రసాద్ రెడ్డి సార్, ఇంచార్జ్ గ్రేస్ రెడ్డి, గౌసియా ముఖ్య అతిథులగా పండుగల ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను వివరించగా, చివరగా విద్యార్థులు ఆడిపాడి ఆనందించగా



ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ఆనందభరితంగా చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్కార్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**శామీర్‌పేట, సెప్టెంబర్ 20 (ప్రజా స్వరం) :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తూముకుంటలో విద్యార్థులు బతుకమ్మలు చేసి విద్యార్థులు పాఠశాల టీచర్లు కలిసి బతకమాడటం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలంగాణ పూల పండగ అయినా బతుకమ్మ గురించి చెప్పి, గౌరమ్మని పూజించి ,కోలాటాలతో సందడిగా బతుకమ్మ ఆడటం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, నాగ శారద, తిరుమలేష్, గుర్రం సత్తి రెడ్డి, వనజ, శ్రీనివాస్ రెడ్డి, రజిని, వరలక్ష్మి, పద్మ, శ్రీదేవి, మహేష్, భాగ్యరేఖ, మంజుల, రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి బతుకమ్మ



తెలంగాణ సంస్కృతి బతుకమ్మ తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే పండుగ బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు రోజుకో తీరున బతుకమ్మను పూలతో పేరుస్తూ జరిపే పండుగ వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ పండుగ వెనుక కూడా అనేక కథలు ఉన్నవి. చోళ రాజు అయిన ధర్మంగదునికి 100 మంది కుమారులు పుడతారు. వారందరూ యుద్ధంలో మరణిస్తారు. వారికి చాలా కాలం తర్వాత లక్ష్మీదేవి అనుగ్రహంతో వారికి ఆడపిల్ల పుడుతుంది. పుట్టక పుట్టక పుట్టిన పిల్లకు బతుకమ్మ అని పేరు పెట్టి నూరేళ్లు బతకాలని ఆశీర్వదిస్తారు. ఆ అమ్మాయే బతుకమ్మ గా పూజలు అందుకున్నది. గునుగు, చామంతి, తంగేడు, తోక చామంతి, ఎర్రగన్నేరు, గడ్డి పువ్వు, బంతి ముద్దబంతి, రకరకాల పువ్వులను సేకరించి బతుకమ్మను పేరుస్తారు. బతుకమ్మ పైన పసుపు ముద్దను నిలిపి గౌరీ దేవిగా పూజలు చేస్తారు. బతుకమ్మ ప్రకృతితో ముడిపడిన పండుగ. పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణకే దక్కింది. తొమ్మిది రోజులు తొమ్మిది పేర్లతో బతుకమ్మను కొలిచేదరు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారు. ఆరోజు నువ్వులు బెల్లం చక్కెర నైవేద్యంగా పెడతారు. రెండవ రోజు అటుకుల బతుకమ్మ ఆరోజు పప్పు బెల్లం అటుకులు ప్రసాదం చేస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ గా పిలుస్తారు. ముద్దపప్పు బెల్లం ప్రసాదంగా చేస్తారు. నాలుగవ రోజు నానే బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలకల బతుకమ్మ, ఆరో రోజును ( అర్రేమి అంటారు ) ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నెముద్దల బతుకమ్మగా పిలుస్తారు. 9వ రోజున సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. బతుకమ్మ పండుగ ఏ వాడకు ఆ వాడవాళ్ళు వాళ్ల వాకిళ్లలో గ్రామంలో కీలక ప్రదేశంలోనూ బతుకమ్మలను పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ ఆడుకుంటారు. బతుకమ్మ ఆటలు ఒక ప్రత్యేకత ఉన్నది. ఓ పద్ధతి ప్రకారం అడుగులు వేస్తూ చప్పట్లు కొడుతూ గుండ్రంగా తిరుగుతూ ఆటపాటలతో బతుకమ్మ ఆటలు ఆడుతూ ఉంటారు. బతుకమ్మ పాటలో గొప్ప సాహిత్యం ఇమిడి ఉంటుంది. బతుకమ్మ పాటలు ఎంతో ప్రసిద్ధిగాంచినవి ఆయా ప్రాంతాల ఆచారాలు పేర్లు అలవాట్లు భాషను కలుపుకొని ప్రాంతీయ కథలతో ఉయ్యాలో గౌరమ్మ అని వలలో అని వెన్నెలలో మాటలను చివరన చేరుస్తూ పాటలు పాడుతారు. సద్దుల బతుకమ్మ దసరాకు ఒకటి రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. సద్దుల బతుకమ్మ రోజు కుటుంబ సభ్యులంతా ఇంట్లోనే ఉంటారు. బతుకమ్మను పెద్దగా పేర్చుకుంటూ పండుగకు ఆడపడుచులు కొత్త బట్టలు ధరిస్తారు. సద్దుల బతుకమ్మ రోజు గ్రామంలో ఉండే ప్రధాన ప్రదేశం దగ్గర బతుకమ్మలను పెట్టి అందరూ ఆడుతారు. బతుకమ్మ ఆడిన తర్వాత బతుకమ్మని ఎత్తుకొని సద్దులు తీసుకొని ఆడుకున్న తర్వాత చెరువుకు దగ్గరికి వెళ్తారు. జొన్న పిండి మక్కా పిండి బెల్లం పెసరపిండి నెయ్యితో చేసిన మలీల సత్తుపిండి దోసకాయ పెసరపప్పు బెల్లం తో సద్దులను తయారు చేస్తారు. చెరువు దగ్గర బతుకమ్మను దించి మరొకసారి ఆడుకొని చెరువులో సాగనంపుతారు. పాటలు పాడుకుంటూ చెరువుల నిమజ్జనం చేస్తారు. తర్వాత తెచ్చిన సద్దులను ఒకరికొకరు పంచుకుంటారు. బతుకమ్మనీళ్ళలో వదలను కూడా ఒక పద్ధతి ప్రకారం చేస్తారు. మోకాలి లోతు నీటి వరకు వెళ్లి నీటిపై బతుకమ్మ నుంచి ఏమాత్రం బతుకమ్మ చెదరకుండా. ఓడుపుగా వదిలి ఇత్తడి తాంబూలాన్ని పక్కకు తప్పిస్తారు. తిరిగి వస్తారు. తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ ప్రస్తావన ఆటపాటలతో ఉద్యమం జరిగింది. బతుకమ్మ ఆటపాటలతో స్త్రీలను భాగస్వామ్యం చేసింది. అందరినీ ఒకటి చేసే బంగారు బతుకమ్మ పండుగ.

రచన
దేవులపల్లి రమేశ్
సిద్దిపేట, నంగునూర్
9963701294





# దేవుళ్ళను పూలతో పూజించడం సహజం

## పూలనే దేవుళ్ళుగా కొలిచే సంస్కృతి పండుగ తెలంగాణ పండగ

**శామీర్‌పేట సెప్టెంబర్ 20(ప్రజాస్వరం) :**

దేవుళ్ళను పూలతో పూజించడం సహజం కానీ పూలనే దేవుళ్ళుగా కొలిచే పండగ ఒకటి ఉంది అదే మన తెలంగాణ బతుకమ్మ పండుగ ఇలా పూలను పూజించే సంస్కృతి ప్రపంచంలో మరెక్కడా లేదు అని దక్ష స్కూల్ అకాడమీ చైర్మెన్ శివశంకర్ అన్నారు. శనివారం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో బతుకమ్మ సంబరాలు మజీద్ పూర్ పాఠశాలలో ఘనంగా జరుపున్నారు. ఈ ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నేటి నుంచి బతుకమ్మ సంబరాలు మొదలుకానున్నాయి. తెలంగాణ ఉద్యమంలో పాటకి ఎంత ప్రాధాన్యం ఉండేదో అలాగే బతుకమ్మకు కూడా అంతే ప్రాధాన్యం ఉంది. తెలంగాణ అస్తిత్వ పోరాటానికి చిహ్నంగా బతుకమ్మ పండుగ మారింది. అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతటి ప్రాధాన్యం కలిగిన బతుకమ్మ పండుగను గురించి విద్యార్థులకు తెలియజేయడం కోసం దక్ష విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో దక్ష విద్యాసంస్థల కరస్పాండెంట్ శివశంకర్, మల్లేష్, ప్రిన్సిపల్ శశిరేఖ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# మున్సిపల్ రోడ్లకు మరమ్మతులు

**శామీర్ పేట సెప్టెంబర్ 20(ప్రజాస్వరం) :**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దేవరయంజాల్ లోని మహాలక్ష్మి కాలనీ, తిరుమల కాలనీ వద్ద పాడైన రోడ్లను తిరిగి మరమ్మత్తు చేయడానికి మున్సిపల్ కమిషనర్ ఏం.ఎన్. ఆర్. జ్యోతి, ఆర్&బి డిప్యూటీ ఈఈ శంకర్, ఏఈ కమిషనర్ ఆదేశానుసారం ఆర్&బి, మున్సిపల్ అధికారుల సిబ్బందితో సంయుక్తంగా మహాలక్ష్మీ వెంచర్ వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు మదలుపెట్టడం జరిగిందని కమిషనర్ తెలిపారు.



# ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కమిషనర్ జ్యోతి సమావేశం



**శామీర్‌పేట, సెప్టెంబర్ 20 (ప్రజాస్వరం) :**

తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని శామీర్ పేటలో శనివారం తుముకుంట మున్సిపల్ కమిషనర్ ఏం.ఎన్.ఆర్ జ్యోతి అధ్యక్షతన ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు వెంటనే పని ప్రారంభించాలని, అర్హులైన లబ్ధిదారులకు కూడా నూతనంగా పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఆలియాబాద్ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు

## మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి

**శామీర్ పేట సెప్టెంబర్ 20(ప్రజాస్వరం) :**

ఆలియాబాద్ మున్సిపల్ ప్రజలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నుండి ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుంది. కష్టాలనుంచి రక్షించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మ దీవించాలని ఆయన కోరారు.



# కలెక్టర్ పై ఆరోపణలను ఖండిస్తున్నాం

## పెద్దపల్లి జిల్లా టీఎన్జిఓ అధ్యక్షుడు బొంకూరి శంకర్

**పెద్దపల్లి,సెప్టెంబర్20(ప్రజా స్వరం):**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని జిల్లా టీఎన్జిఓ చైర్మన్ బొంకూరి శంకర్ తీవ్రంగా ఖండించారు.రామగుండం లోని ఒక ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు వారి సొసైటీకి 10 గుంటల భూమి కేటాయించడానికి జిల్లా సంక్షేమ అధికారి ద్వారా కలెక్టర్ డబ్బులు అడుగుతున్నారని ఆరోపించడం సరైంది కాదని టీజ్యాక్ చైర్మన్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఎల్లప్పుడు ప్రజా సమస్యలు విద్యా ఉద్యోగాలు యువత భవిష్యత్తు వృద్ధుల సంక్షేమం వంటి అనేక అంశాలపై కృషి చేస్తున్నారని,కలెక్టర్ పై అసత్య ప్రచారం చేయడం ఉద్యోగుల మనో ధైర్యం దెబ్బ తీయడమేనని అన్నారు. కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ పాఠశాల,సంక్షేమ వసతి గృహాలు కేజీబీవీలలో విద్యార్థులకు తగిన వసతుల రూపకల్పనకై అన్ని విధాల నిధులు విడుదల చేస్తూ నాణ్యమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని,సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం కొడుకులు వారి వృద్ధులను తల్లిదండ్రులను సంక్షేమం చూడనట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకుంటూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు.ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాల అమలుకు కలెక్టర్ ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు నిర్విరామంగా శ్రమిస్తున్న కలెక్టర్ పై ఆరోపణలు చేయడం పనిచేసే ఉద్యోగులు మన భావాలకు తీవ్రమైన భంగం కలుగుతుందని దీనిని జేఏసి పక్షాన ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వీర బుచ్చయ్య, మాధవి,రవీందర్,ప్రభాకర్,వాణిశ్రీ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి

## ఉషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య



**పెద్దపల్లి,సెప్టెంబర్20(ప్రజా స్వరం):**

ప్రజల సహకారంతోనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని ఉషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు.శనివారం ఉదయం పాఠశాలలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాల ప్రజలందరిదని,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక,భౌతిక వసతుల కోసం తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు ఆర్థికంగా,వస్తురూపేనా సాయం అందించాలని ఆయన కోరారు.దసరా సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పూర్తయిన పాఠాలను ఇంటి వద్ద చదివించాలన్నారు.పిల్లలు చదివిన అంశాలను మరిచిపోకుండా ప్రతిరోజు వాటిని అభ్యాసం చేయిస్తుండాలన్నారు.పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఈర్ల సమ్మయ్య కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఏఏపిసి చైర్పర్సన్ పెండ్లి సరూప,ఉపాధ్యాయుడు సురేష్ కుమార్,పిల్లల తల్లిదండ్రులు,పలువురు పాల్గొన్నారు.



# ఓజీ చిత్రం 'హెడ్ బ్యాండ్స్' ఆవిష్కరించిన పార్వతీపురం జనసేన నేతలు

**మన్యం జిల్లా, సెప్టెంబర్ 20 (ప్రజాస్వరం ) :**

పార్వతిపురం మున్సిపాలిటీ శనివారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మరియు వివిధ శాఖల మంత్రివర్యులు, జనసేన పార్టీ అధినేత "పవన్ కళ్యాణ్" నటించిన ఓజ చిత్రం ఈనెల 25వ తారీఖున విడుదలవుతున్న సందర్భంగా జనసేన పార్టీకి వెన్నుముక ఆయన అభిమానులు, నాయకులు నెయ్యిగాపుల సురేష్, సిరిపురపు గౌరీ, గునాన నరేష్, వంగలపూడి నాని, మానేపల్లి ప్రవీణ్, రెడ్డి నాగరాజు, పొట్నూరు రేవంత్, గేదెల వంశీ తదితరులు ఆధ్వర్యంలో ఈరోజు ఓజ చిత్రం హెడ్ బ్యాండ్స్ జనసేన పార్టీ నాయకులు "చందక అనీల్" చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అనీల్ గారు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు, అభిమాన హీరో అయిన "పవన్ కళ్యాణ్" చిత్రం ఘన విజయం సాధించాలని పార్వతీపురం నియోజకవర్గ జనసేన పార్టీ తరఫున మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. అలాగే చిత్రంలో నటించిన ప్రతి ఒక్క నటులకు, నటీమణులకు మరియు థియేటర్ యాజమాన్యానికి అందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతిపురం నియోజకవర్గానికి సంబంధించిన అబిమానులు, జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన యువకుడు



**ముత్తారం/పెద్దపల్లి,సెప్టెంబర్20(ప్రజా స్వరం):**

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్విండో వైస్ చైర్మన్ గట్టు రమేష్ గౌడ్ స్వప్నల కుమారుడు గట్టు అన్విత్ ఎంబీబీఎస్ లో సీటు సాధించాడు.చిన్నప్పటి నుండి చదువుల్లో రాణిస్తూ ఇటీవల విడుదలైన ఎంబీబీఎస్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. అడవిశ్రీరాంపూర్ గ్రామం నుండి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల తల్లితండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు యువకులు అన్విత్ కు పూలే బొకే అందించి కేకు కట్ చేసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపెల్లి సుదర్శన్,గట్టు సమ్మయ్య గౌడ్,గట్టు సదయ్య గౌడ్,సోమిడి శ్రీనివాస్,మెరుగు చిన్ని,సట్ల సతీష్ గౌడ్,గోస్కుల కుమార స్వామి,తాళ్లపెల్లి రమేష్ గౌడ్,మార్త రాజు,తుంగాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు గంజాయి విక్రేతల రిమాండ్

## శామీర్ పేట సీఐ శ్రీనాథ్

**శామీర్‌పేట, సెప్టెంబరు 20 (ప్రజాస్వరం) :**




గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. శామీర్ పేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ తెలిపిన ప్రకారం ఈ సంఘటన వివరాలీలా ఉన్నాయి. ఈ నెల 19న శుక్రవారం రాత్రి దాదాపు 8 గంటల సమయంలో శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామ సమీపంలోని ఎస్ఆర్ పెట్రోల్ పంపు ముందు ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు శామీర్ పేట పోలీసులకు విశ్వాసనీయ సమాచారమందింది. దీంతో పోలీసులు ఆ చోటుకు వెళ్ళి పకడ్బందీగా విచారణ జరుపగా మేడ్చల్ ప్రాంతానికి చెందిన మర్రి సంజీవ, సయ్యద్ షా ఖాద్రి అనే ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారు. ఈ నిందితుల నుంచి పోలీసులు 200 గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకుని శుక్రవారం అరెస్ట్ చేశారు. అనంతరం శనివారం ఆ ఇద్దరు నిందితులను కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసును శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ దర్యాప్తు చేస్తున్నారు.

# వికలాంగులు, ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా

**జవహర్ నగర్, సెప్టెంబర్ 20( ప్రజాస్వరం ):**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడానికి నిరసిస్తూ శనివారం జోహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు వృద్ధులు వితంతువులు, వికలాంగులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్, వికలాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చి ప్రస్తుతం అధికారంలోకి వచ్చి వాడు రెండు సంవత్సరాలు గడుస్తున్న హామీని నెరవేర్చలేదని వెంటనే ఆసరా పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్



నగర్ లోని ఎమ్మార్పీఎ నగర్ మున్సిపల్ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్త నరేష్ మాదిగ, కొయ్యడ వెంకటేష్, మొగిలిపాక పరుశురాం,బూడిద వెంకటేష్, ,విక్రమ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు, వృద్ధులు, వితంతువులు,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

## రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి

**వికారాబాద్, సెప్టెంబర్ 20(ప్రజా స్వరం):**

సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశము హాలు నందు సమాచార హక్కు చట్టం2005 పై పిఐఓ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మొహసిన పర్వీన్, వైష్ణవి మేర్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణ రెడ్డి,, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సుధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో 137 సమాచార హక్కు చట్టం ద్వారా తక్కువ దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, ఇదే విధంగా కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 17000 దరఖాస్తులను పరిష్కరించి జిరో గా చేయాలనే ఉద్దేశ్యం తో జిల్లాలో పర్యటిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 1 లక్ష 50 వేల మంది రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడుగుతున్నారని తెలిపారు. దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని హార్డ్, సాఫ్ట్ కాపీ లేదా నేరుగా చూడడం ద్వారా పొందవచ్చని, తెల్ల రేషన్ కార్డ్ దారుడు ఉచితంగా సమాచారాన్ని పొందగలరని, ఇతరులు 10 రూపాయల కోర్ట్ ఫీ ద్వారా సమాచారాని చెల్లించి సమాచారం పొందవచ్చని అన్నారు. 4(1 బి) ప్రకారం పౌర సేవలు ఏ సమయంలో అందించాలి, అధికారుల వివరాలను తెలిపే సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా సమాచారాన్ని చట్టం ద్వారా పొందే హక్కు కలిగి ఉందని, వెబ్ సైట్ లో చట్టానికి సంబంధించిన సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉంటుందని. 6(1) క్రింద దరఖాస్తు దారుడు కోరిన సమాచారం అందించాలని, ప్రతి కార్యాలయంలో పి ఐ ఓ, ఏ పి ఐ ఓ లు దరఖాస్తులు స్వీకరించి సమాచారం అందించాలని, పబ్లిక్ అడిగిన సంచారం అందించాలని, తెల్ల రేషన్ కార్డు గ్రామ సమాచారం అడిగి నప్పుడు సున్నా, మండల సమాచారం అడిగినప్పుడు 5 రూపాయలు చెల్లించ వచ్చని తెలిపారు. ఆర్టిఐ చట్టం పై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని లక్ష్యంగా ఆర్టిఐ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్టపరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. పిఐఓ ఇచ్చిన సమాచారం సంతృప్తి చెందని పక్షంలో ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ సంప్రదించేలా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం చట్టంపై పిఐఓ,ఏపిఐ లకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచేందుకు సమాచార హక్కు చట్టం 2005






చాలా దోహదం చేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పిఐఓ లకు ఆర్టిఐ చట్టంపై కల్పిస్తున్న ఈ అవగాహన కార్యక్రమం చాలా ముఖ్యమైనదని జిల్లాలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర సమాచార కమిషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆర్టిఐ చట్టం పై ప్రతి ఒక్క అధికారి పూర్తి అవగాహన పెంపొందించుకొని ఆర్టిఐ మార్గదర్శకాల ప్రకారం అధికారులు స్పందించి దరఖాస్తుదారుకు పారదర్శకంగా సమాచారాన్ని అందించాలని అన్నారు. ఈరోజు జిల్లాలో పెండింగ్ లో గల 137 ఆర్.టి.ఐ ఆప్పీల్ కేసులను కలెక్టరేట్ లో రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ ప్రత్యేకంగా హియరింగ్ నిర్వహించి పరిష్కరించనున్నదని తెలిపారు. జిల్లాలో ఆర్టిఐ దరఖాస్తులు పెండింగ్లో లేకుండా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహసిన్ పర్వీన్, దేశాల భూపాల్, బి.అయోద్య రెడ్డి, వైష్ణవి మెర్ల లు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లో తీసుకుని వెళ్ళేందుకు వారధులుగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టం పై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని అన్నారు. 2005 లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా,ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం సెక్షన్ 21,22 ప్రకారం ఆర్టిఐ కమిషన్ చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు. 2 సంవత్సరాల పైగా ఆర్టిఐ కమిషన్ లేని కారణంగా సుమారు 17000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తగు వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోస్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారతదేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. సెక్షన్ 81(j) ప్రకారం వ్యక్తిగత సమాచారం మాత్రమే ఇవ్వవద్దని, దీనిని దుర్వినియోగం చేయవద్దని అన్నారు. మన దేశంలో తెలంగాణ రాష్ట్రం సమాచార హక్కు చట్టం అమలులో మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం సంబంధించి జిల్లా లో పెండింగ్ ఉన్న 137 కేసులను కమిషన్ సభ్యులు జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో పరిశీలించి పరిష్కరించారు.ముందుగా కల్లెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రధాన కమీషనర్లు పోలీస్ గౌరవ వందనము స్వీకరించి, తదనంతరము మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సమావేశంలో పి ఐ ఓ లు , ఏపి ఐ ఓ లు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శరన్నవరాత్రి ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

**మెదక్ సెప్టెంబర్ 20 (ప్రజా స్వరం) :**

పాపన్నపేట మండలం నాగసన్ పల్లి గ్రామం శ్రీ ఏడుపాయల లో కొలువై ఉన్న శ్రీ వన దుర్గ భవాని అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబర్ 22 తేదీ నుండి అక్టోబర్ 2 వరకు వన దుర్గ భవాని అమ్మవారి కి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఏడుపాయల దుర్గామాత ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రధాన పూజారి శంకర్ పంతులు ఆహ్వానించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను ఆలయ అధికారులు వేదపండితులు ఆశీర్వదించి ఆహ్వాన పత్రికను అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.

# ట్రాన్స్కో అభివృద్ధికి రూ.60 కోట్లు

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 20 (ప్రజా స్వరం ):**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గానికి విద్యుత్ శాఖ నుండి కొత్త సబ్స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు, కొత్త లైన్ల వంటి పనుల కోసం సుమారు రూ.60 కోట్లు ఖర్చు చేసినట్లు పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అదనంగా, మరో రూ.10 కోట్ల రూపాయల ప్రపోసల్స్ ప్రభుత్వానికి సమర్పించబడినట్లు, అవి త్వరలో మంజూరు కాబోతోందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ మొత్తం నిధులు కేటాయించి పనులు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో శనివారం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీంద్ర, డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ నాయుడు తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అందిస్తున్న విద్యుత్ సరఫరా, గృహాలకు అందుతున్న ఉచిత విద్యుత్, తదితర అంశాలపై చర్చించగా, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని, గృహాలకు అందుతున్న ఉచిత విద్యుత్ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

# యూత్ డిక్లరేషన్ ఒక మోసం

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**వికారాబాద్, సెప్టెంబర్ 20(ప్రజా స్వరం):**

వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బీ ఆర్ ఎస్ భవన్ (పార్టీ జిల్లా కార్యాలయం) లో వికారాబాద్ మండలం లోని అన్ని గ్రామాల పార్టీ యువజన విభాగం అధ్యక్షుల తో సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం కింది విధంగా స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర యువతకు మాయ మాటలు చెప్పి, రెచ్చగొట్టి, ధర్నాలు చేయించిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా గద్దెనెక్కాక వారిని గాలికి వదిలేసింది. రెండు లక్షల ఉద్యోగాలు దేవుడెరుగు కనీసం వారు నిర్వహించిన పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించకుండా ఎన్నో అవకతవకలు చేసి యువత, నిరుద్యోగుల జీవితాలతో దుర్మార్గంగా ఆడుకుంటున్నది. కాంగ్రెస్ వస్తే యువత బతుకులు మారుతాయని పొరపాటు పడ్డారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మొండిగా వ్యవహరిస్తూ యువకులు, నిరుద్యోగుల విషయంలో తప్పుల మీద తప్పులు చేస్తోంది. ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినా ప్రశ్నించొద్దు అన్నట్టు నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. నిరుద్యోగులపై లాఠీలను ప్రయోగించి రక్తాన్ని కండ్ల చూసింది. రేవంత్ చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి రాజీవ్ యువ వికాసం పథకానికి లక్షల మంది తెలంగాణ యువత నమోదు చేసుకున్నారు. కానీ ఈ పథకం కూడా మిగతా హామిల వలె మోసం అని తెలిసింది. యువ వికాసం పథకం చివరకు వికసించకుండానే పోయింది. కాంగ్రెస్ చేస్తున్న ఇలాంటి మోసపూరిత కుట్రలను యువకులు గమనిస్తూనే ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు సిద్ధాంగ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు *ల్పడిగళ్ళ అశోక్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మండల యువజన విభాగం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, ఎస్ సి విభాగం అధ్యక్షులు శ్రీనివాస్ ,మండల యువజన విభాగం జనరల్ సెక్రటరీ ఎర్రవల్లి శ్రీధర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, లింగం, నవీన్, వెంకటయ్య గౌడ్ వికారాబాద్ మండలంలోని అన్ని గ్రామాల యువజన విభాగం అధ్యక్షులు పాల్గొన్నారు.




# ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదు

## తాండూరు మున్సిపల్ కమిషనర్ యాదగిరి




**తాండూరు, సెప్టెంబర్ 20(ప్రజా స్వరం):**

స్వచ్ఛత హి ప్రోగ్రాంలో భాగంగా శనివారం తాండూరు పట్టణంలోని పాత తాండూర్ పరిధిలో సిటియు ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. పాత తాండూర్ రైల్వే బ్రిడ్జి కింద అపరిశుభ్రంగా ఉన్నటువంటి ప్రాంతాన్ని గుర్తించి విస్తృతంగా పారిశుధ్య పనులు చేపట్టారు, మురికి కాలువలు, రోడ్లు క్లీన్ చేయించడం వంటి పనులను పారిశుధ్య కార్మికులు చేపట్టారు.. పట్టణ ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని కమిషనర్ బి యాదగిరి స్థానికులకు సూచించారు . అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత హీ ప్రోగ్రాం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్, స్థానిక జవాన్ వెంకటేష్, శాంటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో వ్యక్తి రిమాండ్

**మెదక్ సెప్టెంబర్ 20 (ప్రజా స్వరం) :**

కోర్టు ముందును బైక్ ను చోరీ చేసిన సంఘటన మెదక్ పట్టణంలో చోటు చేసుకుంది. శనివారం మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం మెదక్ జిల్లా కోర్ట్ కార్యాలయం ముందు బైక్ దొంగిలించడం జరిగింది. ఈ కేసులో శనివారం రాందాస్ చౌరస్తా వద్ద అనుమానితుడిని మెదక్ పట్టణ పోలీసులు పట్టుకుని విచారించగా వర్ధం యాదగిరి అనే వ్యక్తి చేసిన దొంగతనాన్ని ఒప్పుకున్నాడు. ఈ నిందితుడు మరో కేసులో బాధితుడు తాళం చెవి బైక్ కి ఉంచి వెళ్లగానే బైక్ చోరీ చేయడం జరిగింది. వాహనదారులు బైక్ పార్క్ చేసేటప్పుడు కాలం సరిగ్గా వేశారా లేదా అనేది చూసుకోవాలని, పాత బైక్ లకు తాళం సెట్ ఏర్పాటు చేసుకోవాలని పట్టణ సీఐ మహేష్ పేర్కొన్నారు.

# పని దినాన్ని మార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

## సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి తోట జీవన్న

**మన్యం జిల్లా,సెప్టెంబర్ 20 (ప్రజా స్వరం) :**

పోరాడి సాధించుకున్న కార్మికులు, ఉద్యోగుల చట్టబద్ధ హక్కు 8 గంటల పని దినాన్ని,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో నిన్న జరిగిన సెషన్ లో ఇంత వరకు రాష్ట్రంలో అమలులో ఉన్న 8 గంటల పని దినాన్ని 13 గంటల పని దినంగా మారుస్తూ నిర్ణయం చేయడాన్ని సిపిఐ (ఎమ్ ఎల్)రెడ్ స్టార్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది! సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యాలయం నుండి ప్రెస్ నోట్ విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అందులో భాగంగానే శుక్రవారం అసెంబ్లీలో 8 గంటల పరిధినాన్ని 13 గంటలుగా మారుస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ఉద్యోగ వ్యతిరే విధానాలకు వ్యతిరేకంగా కార్మిక ఉద్యోగం వర్గాలు పోరాడుతాయని హెచ్చరించారు. 1920 వ సంవత్సరం లోనే స్వతంత్ర పోరాటంలో భాగంగా 8 గంటల పని దినం నినాదాన్ని గాంధీ మహాత్ముడు తో పాటు వివిధ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని దానికి అనుగుణంగానే అప్పటినుండి ఎనిమిది గంటల పని దినం మన దేశంలో అమలు జరుగుతుందని తెలిపారు. స్వాతంత్ర్యం తర్వాత 1948లో పారిశ్రామిక చట్టం దేశంలో అమలు ప్రారంభమైనప్పటి నుండి 8 గంటల పని దినం అనేది దేశంలో అమలు జరుగుతుందని,అంతటి చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని ఈరోజు తుంగలో తొక్కడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దాసోహం అయ్యాయి అనటానికి ఇదే ఉదాహరణ అని తెలిపారు! ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటలకు పని దినాన్ని మారుస్తూ 13 గంటల పని దినంగా మారుస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ సమస్యపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, బొత్స మోహన్ రావు, అరినాన సీతమ్మ పాల్గొన్నారు,,



# దళిత జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం

- కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా
- సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్
- 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20 ప్రజాస్వరం :**

దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగా చూస్తారని, కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం హైదరాబాదు రవీంద్ర భారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలకు మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా సంస్కృతిక శాఖ సారథి చైర్ పర్సన్ డా. వెన్నెల గద్దర్, టూరిజం సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు ఎల్లన్న, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, ఓయూ ప్రొ. డా. మేడి రమణ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, దళిత జర్నలిస్ట్ ఫోరం గౌరవ సలహాదారులు కృష్ణారెడ్డి, ఏ.జి.పి మునగరి కృష్ణ, ఏఐసీసీ నాయకులు కేతూరి వెంకటేష్, దరువు ఎల్లన్న, ఓయూ నాయకులు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కరణ్ సింగ్, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర నాయకులతో కలిసి, మంత్రి వివేక్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి కాక వెంకటస్వామి ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా తను కూడా దళిత జాతి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తను అండగా ఉంటారని ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలిపారు. వెన్నెల గద్దర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే కలం యోధులందరికీ, దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దరువు ఎల్లన్న మాట్లాడుతూ దళిత జర్నలిస్టులుగా మీరు పని చేస్తున్న ప్రాంతాలలో దళితులపై దాడులు, అత్యాచారాలు జరిగితే వార్తలు రాసి వారికి అండగా నిలవాలన్నారు. గతంలో మీడియా మొత్తం అగ్రకులాల చేతిలో ఉండడంతో దళితులకు అన్యాయం జరిగితే ఎక్కడ వార్తలు కనిపించేవి కావు. ఇప్పుడు మీడియా రంగం విస్తరించి సోషల్ మీడియా, డిజిటల్ మీడియా, ఆన్లైన్ పత్రికలు, సెల్ ఫోన్ ఆయుధం లాంటి అవకాశాలు పెరిగాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన బావ ప్రకటన స్వేచ్ఛ హక్కు ప్రకారం వార్తలు రాస్తూ సమాజంలో వివక్షత, అణచివేత ఎక్కడ ఉన్న దళిత ఉద్యమాలకు ఆత్మగౌరవంతో దళిత జర్నలిస్టులు ఐక్యంగా అండగా నిలవాలని తన మాట పాటలతో క్లుప్తంగా వివరించారు. దుర్గం భాస్కర్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులు దళిత, తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఉద్యమకారులకు అండగా నిలుస్తూ వారు ఏనలేని పాత్ర పోషించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన అక్షరజ్ఞానంతో మీ పెన్నులను గన్నులుగా చేసి సమాజంలో జరిగే అణిచివేత, వివక్షత, అంటరానితనం పై యుద్ధం చేయాలన్నారు. మీడియా రంగంలో కూడా కుల వివక్షత ఉందని అగ్రకుల జర్నలిస్టులకు పదోన్నతులు, ఉన్నత పదవులు లభిస్తాయని దళిత జర్నలిస్టులు కింది స్థాయిలోనే పని చేస్తున్నారు. అగ్రకుల జర్నలిస్టులు ఎన్నో ఆస్తులు సంపాదించుకుంటే దళిత జర్నలిస్టులు, ఉద్యమకారులు అనారోగ్య సమస్యలను సంపాదించుకున్నారు. రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే మనందరికీ రక్షణ అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో విలేకరుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జర్నలిస్టులను మెమొంటోస్ తో ఘనంగా సత్కరించారు. మంత్రి వివేక్ జర్నలిస్టులకు బ్యాగులను అందజేశారు. జాతీయ అధ్యక్షులు కాశపోగు జాన్, కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులను ఘనంగా శాలువా మమెంటోస్ తో ఘనంగా సన్మానించారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు ప్రతి ఒక్కరిని శాలువతో సన్మానించి, మెమొంటో, సర్టిఫికెట్, బ్యాగ్ లను అందజేశారు. కళాకారుల ఆటపాటలు ఎంతో చైతన్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం తెలుగు రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, తెలంగాణ వర్కింగ్ కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, జగత్ ప్రకాష్, యాదగిరి, కర్రోళ్ల అన్నమ్మ, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు శ్రీరాముల సుధాకర్, బొల్లం రాజేష్, ర్యాకం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.







## పోషణ మాసం.. ఆరోగ్య రక్షణే లక్ష్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20(ప్రజా స్వరం ) :**

పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ అన్నారు. మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు ఆ తరువాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందని ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నామన్నారు. అయినప్పటికీ కొన్ని కుటుంబాలు వీటిని అందిపుచ్చుకోవడం లేదు. కొందరు తల్లిదండ్రులు కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా తమ పిల్లలకు పౌష్టికాహారం అందించలేకపోతున్నారు. రోజువారీ కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదు. ఇటువంటి కుటుంబాలకు పోషణ మాసోత్సవాల్లో పోషకాహారం అందించనున్నారు. ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక ఐడి ఇవ్వబడుతుందని తెలిపారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అపార్ అకౌంటు రిజిస్ట్రేషన్ చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ డిపిఏ రాము, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, అంగన్వాడి టీచర్, తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజాస్వరం) :**

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించగా అట్టి విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. శనివారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాజీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనుముల నర్సింహ రెడ్డి మాతృమూర్తి ఎనుముల లక్ష్మి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్య పడవద్దని మీ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజీ రెడ్డి, నాయకులు ఇప్ప దయాకర్, రామచంద్రం గౌడ్, భార్గవ్, లక్ష్మారెడ్డి, నందు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 20 ప్రజాస్వరం :**

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తికి గాయాలైన సంఘటన రాయపోల్ మండల కేంద్రం శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బైండ్ల రఘురాములు ఎంఈఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అతడు గజ్వేల్ లో నివాసం ఉంటున్నాడు. విధులు ముగించుకొని సాయంత్రం 7:30 గంటల ప్రాంతంలో తన ద్విచక్ర వాహనంపై గజ్వేల్ కి వెళ్తున్న క్రమంలో రాయపోల్ శివారులోని కేజీబీవీ నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని కుడికాలు కుడి చేతికి తీవ్ర గాయాలయి కాలు పూర్తిగా విరిగిపోయింది. ఈ సంఘటన గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం 108 వాహనంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20 ప్రజాస్వరం :**

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు శేరిపల్లి గ్రామంలో సాంస్కృతిక సారధి కళాకారులు ఆట పాటలతో ప్రదర్శన ఇచ్చారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు శేరిపల్లి గ్రామంలో కళాకారులు ఆటాపాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలు, పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ నియంత్రణ, మత్తు పదార్థాల దుష్పరిణామాలు, పిల్లలు సెల్ఫోన్లు అధికంగా వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు, ప్లాస్టిక్ వినియోగ నిషేధం, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్న సందేశాన్ని పాటల ద్వారా ప్రజలకు చేరువ చేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు ఆస రామారావు, బిట్ల ఎల్లయ్య, కమ్మరి నర్సయ్య, తుమ్మల ఎల్లయ్య, సూరంపల్లి శేఖర్ తదితరులున్నారు.

## ప్రభుత్వంపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికావు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20 ప్రజాస్వరం :**



కాంగ్రెస్ ప్రభుత్వంపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గత రెండు రోజుల క్రితం తిరుమలాపూర్ గ్రామానికి పరామర్శించడానికి వచ్చిన సందర్భంగా యూరియా కొరత, కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు. ఎమ్మెల్యే వంటి పదవిలో ఉన్న నాయకులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందని, వ్యక్తిగత అభిప్రాయాల కంటే ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజల్లో తప్పుదోవ పట్టించే ప్రయత్నమే అవుతుందని పేర్కొన్నారు.

## రాజకీయాలకతీతంగా చెక్కుల పంపిణీ




- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**వికారాబాద్, సెప్టెంబర్ 20(ప్రజా స్వరం):**

చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, నవాబ్ పేట్, శంకర్ పల్లి, షాబాద్, మొయినాబాద్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.65 లక్షల 67 వేల విలువైన (రూ. అరవైఐదులక్షల అరవై ఏడువేలు) విలువ గల 145 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేశారు. రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం ఆర్ ఎఫ్ ఆసరగా నిలుస్తూ కార్పొరేట్ వైద్యం అందిస్తూ ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. అనారోగ్యానికి గురైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజాస్వరం)**

వికలాంగులకు ఫెన్షన్ దారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచి ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు మాసాన్ పల్లి ప్రభాకర్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 22 నెలలు గడుస్తున్నా అమలు చేయలేదు. కాబట్టి వారు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరెన్నో ఆందోళన కార్యక్రమాలను ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కులపోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అరికెల సత్తయ్య, మండల ఉపాధ్యక్షులు గల్వ సంతోష్ రెడ్డి, సభ్యులు స్వామి, ఇప్ప నారాయణ, ఇప్ప రాములు, ఐలయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి దౌల్తాబాద్‌లో బతుకమ్మ సంబరాలు

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20( ప్రజాస్వరం)**



పువ్వులనే పూజించే గొప్ప సాంస్కృతి సంపదాయం ప్రపంచంలో ఎక్కడా లేదని తెలంగాణ రాష్ట్రంలోనే ఉండటం ఎంతో గర్వకారణమని, సంస్కృతి సంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేయడం పాఠశాలల కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం సాహిత్యాన్ని పరిరక్షించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, గజ్జల కనకరాజులు అన్నారు. శనివారం ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ తంగేడు, గునుగు, చామంతి తోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా తీరొక్క పూవోలే తీసుకువచ్చి పాఠశాలలోనే రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి తయారు చేశారు. తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే చిన్నారి విద్యార్థులకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నేర్పించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో బతుకమ్మ సంబరాలకు సహకరించిన తల్లిదండ్రులకు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటల్లో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను ఆటపాటలతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**తాండూరు, సెప్టెంబర్ 20(ప్రజా స్వరం):**

మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెద్దేముల్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, అక్క మహాదేవి, అన్నపూర్ణ పేర్కొన్నారు. శనివారం తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల, యుపిఎస్ పాఠశాల, విద్యార్థులు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా తీరొక్క రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు సునీత, అక్క మహాదేవి, అన్నపూర్ణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ నిలుసుందన్నారు. మన సంస్కృతి గొప్పదని, ఆనందంగా జరుపుకునే పండుగల్లో బతుకమ్మ ఒకటని, తీరు తీరు పూలతో 9 రోజులు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు.



**తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ**

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగని స్వామి వివేకానంద పాఠశాల ప్రిన్సిపల్ జయంతి తెలిపారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాల స్వామి వివేకానంద స్కూల్లో బతుకమ్మ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీరోక్క పూలతో బతుకమ్మను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జయంతి మాట్లాడుతూ... బతుకమ్మ ఉత్సవాలు, వాటి ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, నరేష్ రెడ్డి, అశోక్, రాధ, వెంకటలక్ష్మి, నిర్మల, అప్సాన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పానీయాలకు బానిస కాకూడదు

- ఉజ్వల ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవాలి
- రాయపోల్ ఎస్ఐ కుంచం మానస.

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజాస్వరం) :**



గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలకు బానిసై యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణ గురించి టీ కొట్టు, పాన్ షాపులు, కిరాణా షాపులు, ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకుమండల కేంద్రంలో నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నివారణ కోసం టీ కొట్టు, కిరాణం షాపులు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్, 1908 లేదా రాయపోల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్ కుమార్, శ్యాంసుందర్, రాయపోల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ సి ఓ ఈ పాఠశాల,కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ సరస్వతి తీరుపై జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు

- **బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్**

**వనపర్తి,సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):** మర్రికుంట ట్రైబల్ వెల్ఫేర్ సి ఓ ఈ కళాశాలలో సబ్జెక్టులకు టీచర్లు లేక, శుభ్రత లేక ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులకు కోసం టీచర్లను నియమించాలని, అక్కడున్న ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న తీరు పై చర్య తీసుకోవాలని శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్ ను కలిసి ఫిర్యాదు చేసిన బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ శివ నాయక్, విద్యార్థి సంఘం నాయకులు . వనపర్తి జిల్లాల్లో ఉన్నా మర్రికుంట సమీపంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ సిఓఈ బాలికల కళాశాల పాఠశాల ఇంటర్ విద్యార్థులకు విద్య బోధించడానికి సరైనటువంటి టీచర్ ఫ్యాకల్టీ లేక ఇబ్బందులకు గురవుతున్న ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వం అందించిన సరైనటువంటి మెనూ పాటించకుండా తన ఇష్టం రాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని ఆర్ సి ఓ పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్ ఆవరణంలో ఉన్న గ్రౌండ్ ని కూడా శుభ్రం చేయకుండా కనీసం విద్యార్థులు చదువుకునేటువంటి గదులను కూడా క్లీన్ చేయకుండా, ప్రిన్సిపాల్ కళాశాలకు నాకు విద్యార్థులకు నాకు ఎలాంటి సంబంధం లేదు అనే విధంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థుల యొక్క విద్యను దూరం చేస్తున్న ప్రిన్సిపల్ పై, ఆర్ సి ఓ పై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కోరారు. వారి వెంట గిరిజన నాయకులు టిక్యా నాయక్, జంగీర్ నాయక్,సంతోష్‌నాయక్ ఉన్నారు.




## ఘనంగా సాయి రాఘవేంద్ర జన్మదిన వేడుకలు

**మక్తల్ ప్రతినిధి,సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):** ఆత్మకూరు మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయి రాఘవేంద్రకు జన్మదిన శుభాకాంక్షలు పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ మనసు పూర్తిగా దేవుని వేడుకుని పార్టీ ఎల్లవేళలా ఆయన తోడు నీడ ఉంటామని మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా మాట్లాడుతూ ఎల్లవేళల తోడు ఉంటామని తోడునీడుగా ఉంటామని అందరి ముందు ఒక మాట ఇచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్మదిన శుభాకాంక్షలు వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎండి రైమతుల్లా ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు ప్రతి ప్రతినిధులు ప్రతి ఒక్కరు వచ్చి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




## తిరుమలలో అన్నదానంకు 10 లక్షలవిరాళం అందించిన ఈశ్వర్ కళ్యాణ్ అభయ ట్రస్ట్ అధినేత ఈశ్వర్ నాయుడు దంపతులు

**బంగారుపాళ్యం,సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం బొమ్మాయిపల్లికి చెందిన ఈశ్వర్ కళ్యాణ్ అభయ ట్రస్ట్ బిల్డర్ ఈశ్వర్ నాయుడు దంపతులు శనివారం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన సత్రంలో అన్నదానం అందించేందుకు 10లక్షల రూపాయలు చెక్కును టిటిడి దేవస్థానం ఇఓ ఎ.కె.సింఘాల్ కు అందించారు.



## కాణిపాక ఆలయ నూతన చైర్మన్ గా ఎన్నికైన మణి నాయుడును కలిసిన మండల టిడిపి పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు మణి.

**బంగారుపాలెం,సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు టేకుమంద మణి కాణిపాకం ఆలయం నందు అయ్యప్ప మాలలో ఉన్న పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ ను కలసి తమ గ్రామ సమస్యలను వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్యలను వెంటనే తీరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాణిపాకం ఆలయ దేవస్థాన చైర్మన్ మణి



నాయుడును కాణిపాకం గెస్ట్ హౌస్ నందు కలసి దుశ్యాలవతో సన్మానించి బొకే అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంగ్రెస్‌లో చేరను

- **రాజకీయాల్లో స్పేస్ ఇవ్వరు.. తోసుకుంటూ పోవడమే**
- **కొత్త పార్టీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు**
- **తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతురిని నేనే**
- **కాంగ్రెస్‌లో చేరే ఆలోచన లేదు.. ఎవరూ ఫోన్ చేయలేదు**
- **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

రాజకీయాల్లో స్పేస్ ఇవ్వరని తోసుకుంటూ పోవాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కొత్త పార్టీ పెట్టాలా లేదా అనే దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. పార్టీ పెట్టే ముందు కేసీఆర్ వందల మందితో చర్చలు జరిపారని, ప్రస్తుతం తానూ అదే చేస్తున్నానని స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి సంస్థ రాష్ట్ర కార్యాలయంలో శనివారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతురిని తానే అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చని చెప్పారు. ఇరిగేషన్ శాఖ విషయంలో 2016లోనే కేటీఆర్‌ను అలర్ట్ చేశానన్నారు. నేరుగా సీఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని చెప్పానని గుర్తు చేశారు. కింది స్థాయి కమిటీ పరిశీలన, ఆమోదం లేకుండానే సీఎంకు ఫైళ్లు వెళ్లాయని, కాళేశ్వరం విషయంలో ప్రతి నిర్ణయం కేసీఆర్ దేనని హరీశ్ రావు పీసీ ఘోష్ కమిషన్‌కు చెప్పారన్నారు. కమిషన్ నివేదిక చూస్తే అన్నీ అర్థమవుతాయని వ్యాఖ్యానించారు. హరీశ్ రావుపై కాళేశ్వరం విషయంలో తప్ప తనకు వేరే కోపం లేదని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌లో చేరను..**

కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన తనకు లేదని కవిత అన్నారు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనకూ ఫోన్ చేయలేదని, తాను ఎవర్నీ అప్రోచ్ కాలేదని వెల్లడించారు. బీసీ సమస్య తన మనస్సుకు దగ్గరగా అనిపించిందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకుంటే ముఖ్యమంత్రి, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. చాలామంది తనను కలుస్తున్నారని, ఎమ్మెల్సీ పదవికి స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా చేసినట్లు చెప్పారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మన్‌ను కోరినట్లు పేర్కొన్నారు. ఎందుకు ఆలస్యం చేస్తున్నారో తనకు తెలియదని తెలిపారు. బీఆర్ఎస్ ద్వారా వచ్చిన పదవి ఆనాడు వద్దనుకున్నాను, ఇప్పుడు వద్దనుకుంటున్నానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తనను ఇబ్బందులు పెట్టారని, ఈ విషయం తెలంగాణ ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు మీడియా, బీఆర్ఎస్ సోషల్ మీడియా, సంతోశ్ రావు సీక్రెట్ మీడియా తనపైన దాడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ఊరు నుంచి ఆహ్వానం వచ్చింది కాబట్టే చింతమడకకు బతుకమ్మ ఉత్సవాలకు వెళ్తున్నానని, తాను అక్కడకు వెళ్లడాన్ని రాజకీయ కోణంలో చూస్తారని తెలుసు అన్నారు.

**కృష్ణానది తెలంగాణకు వరం**

ఉమ్మడి ఏపీలో కృష్ణానది జలాల్లో తెలంగాణ వాటా కోసం పోరాటం చేశామని కవిత గుర్తు చేశారు. అప్పుడు స్టే వచ్చిందని, ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచడానికి లక్షా 30వేల ఎకరాలు సేకరించడానికి సిద్ధమైందన్నారు. అదే జరిగితే కృష్ణా నదిలో తెలంగాణ ప్రాంతం వాళ్ళు క్రికెట్ ఆడుకోవడం తప్ప చేసేది ఏం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా నది బోర్డు మీటింగ్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సీఎం పాల్గొని ఆల్మట్టికి వ్యతిరేకంగా వాదనలు వినిపించాలని కోరారు.





## పుస్తక పఠనంతోనే మేధోశక్తి వృద్ధి. చరిత్రను యువత అధ్యయనం చేయాలి




- **నవ తెలంగాణ పుస్తక ప్రదర్శనశాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**

**వనపర్తి,సెప్టెంబర్ 20 (ప్రజాస్వరం):** విద్యార్థి దశ నుంచి పండు ముసలి వరకు పుస్తక పఠనంతోనే మేదోశక్తి వృద్ధి చెందుతుందని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నవతెలంగాణ దినపత్రిక పబ్లిక్ సింగ్ హౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనశాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఎస్పి రావుల గిరిధర్ కు నవ తెలంగాణ జనరల్ మేనేజర్ వాసు, ఉమ్మడి జిల్లా మేనేజర్ కార్తీక్, ఉమ్మడి జిల్లా ప్రతినిధి పరిపూర్ణం, డెస్క్ ఇన్చార్జ్ భాస్కర్, వనపర్తి జిల్లా ఏడివిటీ ఇన్చార్జి బాబు, జిల్లా రిపోర్టర్ రాము పూలబొకేలు అందించి స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శనశాలను ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నేటి యువతీ యువకులు ఎంతో మంది చరిత్ర తెలియక, ఉద్యోగాలు సాధించలేక పలు రకాల అవస్థలు పడుతున్నారని తెలిపారు. కానీ ఇలాంటి పుస్తక ప్రదర్శనశాలలో లభించే చరిత్రకు ఆనవాలైన ఎన్నో పుస్తకాలు ఉంటాయని, వాటిని పోనీ అధ్యయనం చేయడం ద్వారా మేథో సంపత్తి పెరుగుతుందని సూచించారు. ఎలెక్స్ హెలీ రచించిన ఏడు తరాలు, తరాలు, నండూరి రామ్మోహన్ రావు రచించిన విశ్వ విజ్ఞాన దర్శిని, సత్యాన్వేషణ, కాళోజీ రచించిన ఆత్మకథ 'ఇదీ నా గొడవ' వంటి పుస్తకాలు ఎన్నో ఉన్నాయని వాటిని యువత కొని చదవాలన్నారు. వాటితోపాటు చట్టాలు, న్యాయ వ్యవస్థల తీర్పులు, లాండ్ ఆర్డర్, ప్రజాస్వామ్య వ్యవస్థల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని హితబోధ చేశారు. చిన్ననాటి నుంచే తమ అభిరుచులకు అనుగుణంగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యనభ్యసిస్తూనే సమాజానికి సంబంధించిన ఎన్నో సంఘటనలు సమాచార సేకరణలు చేయడంతో వివేకవంతులుగా తయారవుతారని, ప్రతి కుటుంబంలో చిన్ననాటి నుంచి పిల్లలకు ఇది అలవాటు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీని నవ తెలంగాణ సిబ్బంది శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి జబ్బార్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు గంధం నాగరాజు,నవతెలంగాణ పబ్లిషింగ్ బుక్ హౌస్ ఇన్చార్జి కొమ్ము సత్యం, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాలో ఏ డివిటి ఇన్చార్జిలు ప్రవీణ్,రమేష్,లక్పతి, తిరుమలేష్,కుమార్,దిలీప్,స్థానిక ఉపాధ్యాయులు, విద్యావంతులు,యువకులు పాల్గొన్నారు.







## గాయత్రి హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు

**వలిగొండ,సెప్టెంబర్ 20(ప్రజాస్వరం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం లోనిగాయత్రి హైస్కూల్ నందు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ముందస్తు బతుకమ్మ సంబరాలు విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఈ ఓ ,సుంకోజు భాస్కర చారి పాల్గొని వారు మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకు నేర్పిన అమ్మ అని అర్థం ప్రపంచంలో ఏ దేశంలో చేసుకోని పండుగ మన తెలంగాణ రాష్ట్రంలో జరుపుకుంటాం, తీరొక్క పూలను తెచ్చి పేర్చి భక్తితో పూజిస్తాము ప్రతి మహిళ సంతోషంగా జరుపుకునే బతుకమ్మ పండుగ అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, పడమటి మురళీధర్ రెడ్డి, కొంతం బిక్షపతి, పాలకూర్ల వెంకటేశం, స్వామి రాజు, బిమిడి కవిత, జక్క నవీన్, స్వామి రమేష్, రెబ్బ, సాయి తేజ, గంగా దారి దయాకర్,సుదీర్ ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శామీర్పేట్ రక్తదాన శిబిరం లో ముఖ్య అతిధి గా హాజరైన ఎన్.హైమా రెడ్డి.

**మేడ్చల్ రూరల్,సెప్టెంబర్ 20 (ప్రజాస్వరం):** ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాపక్షం 2025 లో బాగంగా మేడ్చల్ రూరల్ జిల్లా శామీర్ పేట్ బీజేపీ అధ్యక్షులు శ్రీ కృష్ణ అధర్యం లో ఈ రోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ముఖ్య అతిధి గా మల్కాజ్గిరి బీజేపీ పార్టీ ఎన్. హైమారెడ్డి,మైవాయస్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.











EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999